నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సోమవారం
6 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# హైందవ ధర్మ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలి



## హైందవ శంఖారావం సభకు వెళ్లిన భక్తులకు ఆహారం, నీరు పంపిణీ చేసిన జీవీ





**వినుకొండ, మేజర్ న్యూస్ :** హైందవ ధర్మపరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అది అందరి సమిష్టి బాధ్యత అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆదివారం అన్నారు. అందకోసం ఎవరు ఏ రూపంలో ప్రయత్నం చేసినా సంఘీభావం ప్రకటించడం, మద్దతుగా నిలవడం చేయాలని కోరారు. విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు హిందువులు పెద్దఎత్తున తరలివెళ్లారు. హైందవ శంఖారావం సభకు తరలివెళ్తున్న వారికి విజయవాడ జాతీయ రహదారిపై కాజా టోల్ గేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్ మెంట్ సొసైటీ, శ్రీ మహదేవ హిందూ ధర్మపరిరక్షణ సమితి, శ్రీ యోగా విద్య ప్రాణశక్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆహారం, నీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. సభకు వెళ్తున్న హిందువులకు తేనీరు, బిస్కెట్లు, మజ్జిగ, పులిహోర, తాగు నీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గడిచిన అయిదేళ్లుగా రాష్ట్రంలో విపరీత పరిస్థితులు నెలకొన్నా యని, అవి ఇప్పుడిప్పుడు చక్కబడుతు న్నాయని అన్నారు. మన మతాన్ని ఆచరించడం, పరమతాన్ని గౌరవించడం అన్న స్పృహ పెరిగిన రోజు ఎలాంటి ఇబ్బందులు రావన్నారు.



## ప్రభుత్వ అధికారిని అన్న విషయాన్ని మరచి కమిషనర్ ప్రవర్తిస్తున్నారు

- బుడమేరు వరద ఘటనలలో దుర్వినియోగమైన నిధులపై విజిలెన్స్ విచారణ జరిపించాలి
- నేను కమిషనర్ పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదు..
- విచారణలో నాదే తప్పని తేలితే క్షమాపణ చెప్పడానికి సిద్ధం
- కనీస సమాచారం లేకుండా వ్యక్తిగత సిబ్బందిని తొలగించారు
- నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు


**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారిని అన్న విషయాన్ని కమిషనర్ మరచి ప్రవర్తిస్తున్నారని, నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పొరపాటున అన్న ఒక్క పదాన్ని అడ్డం పెట్టుకొని సమావేశంను బాయ్ కాట్ చేసే అధికారం కమిషనర్‌కు ఎవరిచ్చారని నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రా బాబు ప్రశ్నించారు. జరిగిన ఘటనపై ఉన్నత స్థాయి అధికారితో విచారణ జరిపించాలని నా తప్పు ఉంటే బేషరతుగా క్షమాపణ చెప్తానని, కమిషనర్ తప్పు వుంటే ఏం చేస్తారో అధికారులు తెలియచేయాలని డిమాండ్ చేసారు. ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వాల ధ్యేయం.. ఖచ్చితంగా నిధుల దుర్వినియోగం జరిగింది.. విజిలెన్స్ ఎంక్వయిరీ వెయ్యాల రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుడమేరు ముంపు సమయంలో జరిగిన ఊపద్రవాన్ని అడ్డుపెట్టుకొని కమిషనర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఖచ్చితంగా నిధుల దుర్వినియోగం జరిగిందని విమర్శించారు. బుడమేరు ఘటనలో 17లక్షల భోజనం ప్యాకెట్లకు గాను 3,31, 800 వాటర్ బాటిళ్లను పంచినట్లు తెలిపారని ఇవన్నీ ఎక్కడ పంచారో వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేసారు. ఒక భోజనం ప్యాకెట్ కు అరలీటరు మిగతా 3వ పేజీలో

# పల్లెల్లో కనిపించని సంక్రాంతి..!!



రంగురంగుల హరివిల్లులతో తీర్చిదిద్దిన లోగిళ్లు, పసుపు కుంకుమలు వేసిన గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, పిండి వంటల ఘుమఘుమలు, ఎటు చూసినా పతంగులు, కొత్త అల్లుళ్లు.. సంక్రాంతి వచ్చిందంటే ఆ సందడే వేరు. కానీ పాశ్చాత్య ధోరణి వెంట పాకులాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను మర్చిపోతున్నాం. నేటి తరం.. గంగిరెద్దులు, హరిదాసులు అంటే.. అవేమిటీ? అనే అడిగే పరిస్థితికి మనమొచ్చాం.. ఒక్క సారి మనమేం మర్చిపోతున్నామో గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. పది రోజుల ముందు నుంచే గంగిరెద్దుల నాట్యాలు, హరిదాసుల సంకీర్తనలు, ఇళ్ల ముంగిట రంగవల్లులు, వాటి మధ్య గొబ్బెమ్మలు.. వెరసి పచ్చటి పల్లెల్లో సంబురం వెల్లివిరుస్తుండేది. వేర్వేరు మిగతా 3వ పేజీలో

- పల్లె సీమల్లో కనిపించని హడావిడి
- కనిపించని గంగిరెద్దుల సందడి
- హరిదాసుల మువ్వల గజ్జల సవ్వడి ఎక్కడ?
- లోగిళ్ళ ముందు రంగవల్లులేవి?



రంగురంగుల హరివిల్లులతో తీర్చిదిద్దిన లోగిళ్లు, పసుపు కుంకుమలు వేసిన గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, పిండి వంటల ఘుమఘుమలు, ఎటు చూసినా పతంగులు, కొత్త అల్లుళ్లు.. సంక్రాంతి వచ్చిందంటే ఆ సందడి పది రోజులు ముందే మొదలయ్యేది. నేడు సంక్రాంతి సంబరాలు, సాంప్రదాయాలు కాలక్రమంలో కనుమరుగవుతున్నాయి. గ్రామాల్లో హరిదా సులను చూసి చాలా కాలం అవుతోందని నేడు మన పెద్దలు నిరాశ పడుతున్నారు. గతంలో సంక్రాంతి పండుగ నెల ప్రారంభమైన వెంటనే వీధి వీధిన ఘల్లు ఘల్లున గజ్జల మోతతో సాంప్రదాయ నటించేస్తూ కనిపించే హరిదాసులు నేడు లేరు. చక్కటి రంగురంగుల వస్త్రధారణతో కనిపించే గంగిరెద్దులు, గ్రామ కూడలిలో కనిపించే గంగిరెద్దుల ఆటలు, సీతారాముల వేషధారణలో పెళ్లిళ్లు లేడు కంటికి కనిపించడం లేదు. ఇలా ఏళ్ళు గడిచే కొద్ది సంక్రాంతి సంప్రదాయాలు అడుగంటుతున్నాయని పలువురు పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## ప్రజా సమస్యల పరిష్కారానికి అభయ హస్తం ప్రజా దర్బార్



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం సోమవారం, రేపు బొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ప్రజా దర్బార్ జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీ.వి. ఆంజనేయులు హాజరుకా నున్నారు. బొల్లాపల్లి మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు మీ సమస్యలను ప్రస్తావించి, పరిష్కరించుకునేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది. ప్రజా సంక్షేమం, అభివృద్ధే మా లక్ష్యం. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, మీ సమస్యలకు పరిష్కారం పొందగలరు.

## 7 నుంచి ఉండవల్లిలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి ఉండవల్లి దేవుడి మన్యం మైదానంలో ఈనెల 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కే దినేష్ చక్రవర్తి, గాజుల సురేష్ లు ఆదివారం తెలిపారు. జనసేన నాయకులు జొన్న రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు గాదె వినయ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులకు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందని, పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూము 30 వేల నగదు, రెండవ బహుమతిగా రూపం 15 వేల నగదు, మూడో బహుమతిగా రూ. 7వేల నగదు బహుమతులను అందించడం జరుగు తుందని వారు తెలిపారు.

## ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులుగా ఏల్చూరి వెంకటేశ్వర్లు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఏల్చూరి వెంకటేశ్వర్లు అభినందన సభ ఘనంగా నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణంలోనే శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వెనుక ఉన్న ఏసీ కళ్యాణ మండపంలో అభినంద సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ గుంటూరు అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు, అభినందన సభ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా మాజీ శాంభరాప్ కామర్స్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు విచ్చేశారు. వీరిని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సభ్యులు ఘన స్వాగతం పలికి ముందుగా అమ్మవారి పూజా కార్యక్రమాలలో అనంతరం అభినందన సభకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కనిగిరి శ్రీనివాసరావు, రఘురామయ్య, సాంబశివరావు (వనిజ), శంకరరావు, వనపర్తి సుబ్రహ్మణ్యం, ఏలూరు ఆంజనేయులు, రామారావు గుండా, కొత్త రాధాకృష్ణమూర్తి, రామకృష్ణారావు, వెంకటాచలపతిరావు, మోహన్ రావు, సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య, సత్యం, టీవీఎస్ రమేష్, సాంబశివరావు, సైదారావు, పుల్లారావు, అమ్మవారి దేవస్థానం కమిటీ పెద్దలు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

## డీజీపీతో షాబుఖారీ బాబా దర్గా ఉరుసు మహోత్సవ ఆహ్వాన కమిటీ ప్రతినిధుల భేటీ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఏపీ డిజిపి ద్వారక తిరుమలరావు తో కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవ కమిటీ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి లోని డీజీపీ కార్యాలయం లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉరుసు మహోత్సవం ఆహ్వాన పత్రాన్ని కమిటీ సభ్యులు డీజీపీ ద్వారకా తిరుమలరావు కు అందజేశారు. షాబుఖారీ బాబా దర్గా 500 సంవత్సరాల పైగా పురాతన చరిత్ర కలిగి ఉందని, మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తూ ఎంతో విశిష్టత కలిగిందని,జనవరి 9,10,11 తేదీలలో జరిగే ఉరుసు మహోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా లక్షలాదిగా భక్తులు హాజరవుతారని డీజీపీ కి తెలిపారు. ఉరుసు మహోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి భద్రత ఏర్పాట్లు చేసేందుకు పోలీస్ అధికారులకు సూచనలు చేస్తానని డిజిపీ వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులు ముక్తర్ అలీ, తబ్రేజ్ అలీ, మొహమ్మద్ అప్సర్, ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం భారీ బహిరంగసభకు వెలుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించిన : పుల్లారావు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్:** సర్వ మతాల సమూహమైన భారతదేశం, శాంతి, సహనం, సౌభ్రాతృత్వాలకు కేంద్రబిందువుగా నిలవడం భారతీయులందరూ గర్వించాల్సిన విషయమని, మనదేశ సంస్కృతీ సంప్రదాయాలు,మనలోని ఐకమత్యాన్ని చూసే మన దేశాన్ని ప్రపంచదేశాలన్నీ గౌరవిస్తున్నాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామంలో ఆయన హైందవ శంఖారావం పేరిట విజయవాడ సమీపంలోని కేసరపల్లిలో జరుగుతున్న భారీ బహిరంగసభకు వెలు తున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేవాలయాల పరిరక్షణతో పాటు, వాటికి స్వయం ప్రతిపత్తి కల్పించాలనే సదుద్దేశాన్ని తెలియచేస్తూ నిర్వహిస్తున్న సభకు వెళ్లే వారందరూ చిత్తశుద్ధి, దీక్షతో ఉండాలని, ఆవేశకావేశాలకు లోను కాకుండా శాంతి, సహనంతో వ్యవహరించాలని మాజీ మంత్రి సూచించారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కేరింత కార్యక్రమం





**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:** మంగళగిరి– తాడేపల్లి కార్పొరేషన్ పరిధి పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో ఆదివారం కేరింత అనే వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి, తాడేపల్లి, తెనాలి, గుంటూరు రోటరీ క్లబ్ లకు చెందిన కుటుంబాలు హాజరయ్యాయి. ఈ సందర్భంగా తోటలో ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కౌన్సిలర్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ అన్నే రత్న ప్రభాకర్ మాట్లాడుతూ స్నేహం, సేవ అనే ప్రధాన లక్ష్యాలతో రోటరీ పనిచేస్తుందన్నారు. రోటరీ ప్రతినిధుల మధ్య ఐక్యత ఉంటే ఎన్నో సేవా కార్యక్రమాలు చేయవచ్చని, అలాంటి ఐక్యతకు కేరింత వంటి కార్యక్రమాలు సభ్యులకు బలాన్ని చేకూర్చుతాయన్నారు. పబ్లిక్ ఇమేజ్ కో–చైర్ ఇసునూరి అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఫ్రెండ్షిప్, ఫెలోషిప్ లకు సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోటరీ కుటుంబ సభ్యులు ఉల్లాసంగా, ఉత్సాహంగా మంచి వాతావరణంలో కేరింత కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ అంటే సేవే కాదు ఫెలోషిప్ కూడా ఉంటుందని, దానిలో భాగంగానే కేరింతర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మంగళగిరి రోటరీ తోపాటు తాడేపల్లి, తెనాలి, గుంటూరు రోటరీ ప్రతినిధులు కూడా హాజరయ్యారన్నారు. ఆహ్లాదకరమైన వాతావం ణంలో కేరింత కార్యక్రమం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రోటరీ ప్రధాన కార్యదర్శి అందే మురళి, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, తాడేపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, తెనాలి రోటరీ ప్రతినిధి కందిమళ్ళ స్వప్న, వీజే విద్యా సంస్థల డైరెక్టర్ ప్రెగడ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించని వాహనదారులుపై చర్యలు తీసుకోరా?

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** హెల్మెట్ ధరించని వాహన దారులు పై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని ప్రజలు కోరుకుంటున్నారు. టూ వీలర్ పై డబల్ రైడింగ్, త్రిబుల్ రైడింగ్ చేస్తూ అతివేగంతో పోతూ ప్రమాదాలు కొనుతెచ్చు కుంటున్నారని, దీనికీ తోడు మద్యం సేవించి వాహనం నడుపుతున్నారని ఆటువంటి వాహన దారులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుతున్నారు. హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, దుగ్గిరాల మండల గ్రామంలో హెల్మెట్ ధరించకపోవడం వల్లనే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ తలకి రక్షణ కవచము. లా ఉపయోగపడుతుందని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువగా హెల్మెట్ లేనందున తలకు గాయాలు. తగిలి మరణించడం జరుగుతుందని, ప్రమాదాల నుండి బయట పడేందుకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు వాహనం నడిపే వాహనదారుల విధిగా హెల్మెట్ ధరించాలని కోరుచున్నారు. చిన్నచిన్న ఇబ్బందులను చూసి హెల్మెట్ ధరించినందున ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా పోలీసులు తగు చర్య లు తీసు.. కోవాలని, లేని వాహానాదారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ డబల్ రైడింగ్ తో రోడ్డుపై అతివేగంగా చిన్నారులు సైతం వెళుతున్నారని, అటువంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలంటూ, కోరుచు న్నారు. ముఖ్యంగా దుగ్గిరాల మండలంలో మైనర్లు వాహనాలు నడుపుతున్నారని. వెహికిల్ చెకింగ్ నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటున్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ఆదివారం కమిషనర్ లాంచెస్టర్ రోడ్, సాయికృష్ణ నగర్, ఆనందపేట, బిఆర్ స్టేడియం రిజర్వాయర్ ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది రికార్డ్ చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పనులను ప్రతి రోజు పరిశీలించాలని, నాణ్యతలో లోపం గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ప్రాధాన్యత క్రమంలో చేపడతామన్నారు. అలాగే నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు జరిగేందుకు డివిజన్ల పునర్విభజన చేశామని, పనులకు అవసరమైన వాహనాలు, పుష్ కాట్స్, బిన్లు అందించినందున, శానిటరీ ఇన్స్పెక్టర్లు క్రమ పద్ధతిలో పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రం, గ్యాంగ్ వర్క్ ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో శుభ్రం జరగాలన్నారు. పర్యటనలో ఏఈ రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ అంగడి రాజేష్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీ సంఘాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న : నాగేశ్వరరావు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వై నాగేశ్వరరావు రాష్ట్రంలో బీసీ సంఘాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తు నేడు చిలకలూరిపేటకు విచ్చేసినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల వెంకట కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని వెంకట కోటయ్య అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బీసీలను ఏకతాటి మీదకి తెచ్చేందుకు బీసీ సంఘ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రెండవసారి ఆర్ కృష్ణయ్య రాజ్యసభకు ఎన్నిక కావడం బీసీల అదృష్టం అని ఆయన తెలిపారు. బీసీలలో నాయకులను తెలుసుకొని బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ... 70 సంవత్సరాలుగా అనేక ప్రభుత్వాలు వచ్చిపోయాయని బీసీల కోసం ఎన్ని సంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ఫలితం శూన్యం అని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీలు నేటికీ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడ్డారని ఆయన అన్నారు. కావున తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని చేపట్టామని ఆయన అన్నారు. 50 శాతానికి పైన ఉన్న బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అలాగే బీసీ మహిళలకు కూడా చట్ట ప్రకారం అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి కేంద్రంలో కూడా బీసీ సంక్షేమానికి సంబంధించిన మంత్రిని కేటాయించాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పల్లెల్లో కనిపించని సంక్రాంతి..!!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లోని బంధువులందరూ ఒక్క చోటకు చేరి ఆనందంగా గడిపేవారు. ఇదంతా ఒకప్పటి మాట. కాలానుగుణంగా పెను మార్పులు చోటుచేసుకున్నాయి. ఆధునిక యుగంలో, హడావుడి జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు ఆదరణ కోల్పోతున్నాయి.

**నాటి సంబరాలేవి?**

సంక్రాతి సమీపిస్తున్నా నేడు పల్లెల్లో గంగిరెద్దులు కనిపించడం లేదు. హరిదాసుల సంకీర్తనలు వినిపించడం లేదు. పాశ్చాత్య యుగంలో వీరికి ఆదరణ లేకపోవడం ఒక కారణమైతే, ఆయా జాతుల వారు కులవృత్తులను మానుకోవడం మరో ప్రధాన కారణంగా చెప్పవచ్చు. దీంతో సంక్రాతి సందర్భంగా పల్లెల్లో కనిపించాల్సిన సంబురం దూరమవుతోంది. ఇళ్ల ముందు రంగవల్లులు సైతం మొక్కుబడి గానే సాగుతున్నాయి. ఘుమఘుమ వాసనలతో ఇళ్లలో తయారు చేసే పిండి వంటల స్థానంలో రెడీమేడ్ వంటలు చోటు సంపాదించుకున్నాయి. బంధువుల మధ్య ఆప్యాయతలు దూరమవుతున్నాయి. అందరూ సెల్ఫోన్లలో కబుర్లు, ఇంటర్నెట్, వాట్సప్ చాటింగ్లకే పరిమితమవుతున్నారు.

**మూడు రోజుల సంక్రాంతి నామ మాత్రమే**

సంక్రాంతిని మూడు రోజులు చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమ. మొదటి రోజు భోగి మంటలు వేస్తారు. నవధాన్యాలు, రేగిపండ్లతో స్నానాలు చేస్తారు. నువ్వులు, పెసళ్లు కలిపిన పులగం తింటారు. సంక్రాంతి నాడు దేవునికి





నైవేద్యం పెడతారు. సోదరీమణుల దీవెనలు, గారెల వంటకాలు సరేసరి. కనుమ రోజున పశువులను అందంగా అలంకరించి పూజిస్తారు.

**కనుమరుగవుతున్న సంక్రాంతి హడావిడి**

రెండు దశాబ్దాల ముందు వరకు సంక్రాంతి వచ్చిందంటే పది రోజుల ముందు నుంచే పల్లెల్లో బంధుమిత్రులతో హడావుడి ఉండేది. ఎద్దుల కొమ్ములకు రంగులు వేసి, గ్రామంలో పందెపు బండలు లాగించేవాళ్లం. గంగిరెద్దులోళ్ల పొగడ్తలు, హరిదాసుల కీర్తనలతో గ్రామాలన్నీ సందడిగా ఉండేవి. సంప్రదాయాన్ని ముందు తరాలకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతో ఉంది. సంక్రాంతి పండగంటే పిండి వంటలు, మాంసాహారాలు మాత్రమే తెలుసు. కొత్త దుస్తులు వేసుకుంటాం. హరిదాసుల పాటలు, గంగిరెద్దుల నాట్యాలు విన్నాం.. కానీ చూసిన సందర్భాలు లేవు. ఇవన్నీ ఇంటర్నెట్లో చూస్తున్నాం. పండగకు పది రోజుల పాటు గ్రామాల్లో గడపడమంటే నేడు కుదరని పనిగా మారిందని మన పెద్దలు చెబుతున్నారు.

**తోచిన ముగ్గులు వేస్తాం**

సంక్రాంతికి తోచిన ముగ్గులు వేస్తాం. గొబ్బెమ్మలు అమ్మకే తెలుసు. పతంగులు ఆడే తీరికెక్కడిది. పిండి వంటలు కూడా చేయడం రాదు. హరిదాసుల సంగతే తెలియదు. అప్పుడప్పుడు గ్రామాల్లో గంగిరెద్దుల వాళ్లను చూసామంటూ నడి వయసు యువకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా సంక్రాంతికి పదిహేను రోజుల ముందు నుంచే పోటీలు పడి పెద్ద పెద్ద ముగ్గులు వేసేవాళ్లం. పండుగ మూడు రోజలు ప్రత్యేక ముగ్గులు సరేసరి. ఆవుపేడతో గొబ్బెమ్మలు పెట్టి, వాటిపై పసుపు కుంకుమలు చల్లేవాళ్లం. అనేక రకాల పిండి వంటలు చేసి కుటుంబ సభ్యులందరం కలిసి కబుర్లు చెప్పుకుంటూ ఆరగించేవాళ్లం. ఇలాంటి చక్కటి సాంప్రదాయ పరిస్థితులు నేడు ఎక్కడ కనిపించకపోవడంతో సంక్రాంతి సంబరాలు భవిష్యత్తులో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలు పెద్దలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

# యూటీఎఫ్ బ్యాగులు, క్యాలెండర్ ఆవిష్కరణ



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** నగరంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం సాయంత్రం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన లంచ్ బ్యాగులు, నూతన సంవత్సర క్యాలెండర్స్ ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారి కే బాబు లంచ్ బ్యాగులను ఆవిష్కరించారు. పాత బ్యాంక్ కాలనీలోని యూపీ స్కూల్ (ఎల్ ఈ గర్ల్స్)లో యూటీఎఫ్ పట్టణ అధ్యక్షులు కే సైదా నాయక్ క్యాలెండర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాబు మాట్లాడుతూ యూటీఎఫ్ పట్టణ శాఖ ఉపాధ్యాయులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా లంచ్ బ్యాగులు ప్రత్యేకంగా తయారు చేయించి ఉచితంగా అందజేయడం అభినందనీయ మన్నారు. యూటీఎఫ్ పట్టణ అధ్యక్షులు సైదా నాయక్ మాట్లాడుతూ లంచ్ బ్యాగులతో పాటు ఉపాధ్యాయుల సెలవు దినాలు తదితర విషయాలతో రూపొందించిన క్యాలెండర్ ఉపాధ్యాయులకు అందజేయడం జరుగుతుం దన్నారు. పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ లంచ్ బ్యాగులు, క్యాలెండర్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్ వి శివరామిరెడ్డి, కోశాధికారి ఎస్కే రహమాన్, జిల్లా నాయకులు ఎం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారిని అన్న విషయాన్ని మరచి కమిషనర్ ప్రవర్తిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

నీటిని సైతం కేటాయించలేదని స్పష్టం చేశారు. రూ.9 కోట్లకు పైగా నిధులను వరదలను అడ్డుపెట్టుకొని దుర్వినియోగం చేశారని, తమ వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఆగమేఘాల మీద నిధులను మంజూరు చేసి నచ్చిన వారికి బిల్లులను చెల్లించారని విమర్శించారు. ఇదిలా ఉంటే ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు ఖచ్చితంగా సంబంధిత అధికారులు సమాధానం చెప్పుకోవాలి... నేనేరాజు – నేనే మంత్రి అన్న తీరుగా కమిషనర్ వ్యవహరించడం కుదరదన్నారు. టిడిపి నాయకుల మెహర్బాణీ కోసం. తన పబ్బం గడుపుకోవాడనికే కమిషనర్ ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. మా వ్యక్తిగత సిబ్బందిని సైతం ఎటువంటి నోటీసులు లేకుండా విధులనుండి వెనక్కు పిలిపించుకున్నారని తెలిపారు. అణచివేత ధోరణి ఏ అధికారికి భావ్యం కాదని.. తాను ప్రభుత్వ అధికారిని అన్న విషయాన్ని కమిషనర్ మరచి ప్రవర్తిస్తున్నారన్నారు. కౌన్సిల్ సమావేశంలో జరిగిన అంశాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కార్పోరేషన్ లో ఉన్న ఫిక్స్ డిపాజిట్లు ఎంత, డ్రా చేసింది ఎంత అన్న అంశంపై తోటి కార్పోరేటర్ ప్రశ్న అడగటం జరిగిందని అధికారులు ఇచ్చిన సమాధానంలో "పరిపాలన అంశం" అంటూ చేర్చడం పై నేను అభ్యంతరం వ్యక్తం చేశానే తప్పా నేను అధికారులను, బూతులు తిట్టలేదన్నారు. ప్రజా ప్రతినిధులకు సమాధానం చెప్పలేని పరిపాలన అంశం ఏముంటుంది. తమాషా చేస్తున్నారా అని కమీషనర్ నేను ప్రశ్నించలేదున్నారు. ఆ పదాలు చేర్చిన ఉద్యోగి ఎవరూ అని మాత్రమే ప్రశ్నించానని పునరుద్ఘాటించారు. దానికే కమీషనర్ మైక్ విసిరేసి, పేపర్లు చింపివేసి వెళ్ళిపోయారన్నారు.

# నేడే నీటి సంఘాల సమావేశం



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** కొత్తగా నీటి సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారికి అవగాహన సదస్సు సోమవారం పిడుగురాళ్లలో నిర్వహిస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈ ఆదినారాయణ ఆదివారం మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ పిడుగురాళ్ల డీఈ కార్యాలయంలో సాగునీటి కాలువల నిర్వహణ ప్రభుత్వానిధులు వినియోగం, రైతాంగ సమస్యల పరిష్కారాంశాలపై సాగునీటి సంఘాల చైర్మన్ లు, సభ్యులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## నేడు డయల్ యువర్ కమిషనర్



నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863–2224202) కార్యక్రమం సోమవారం ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు నిర్వహిస్తు న్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని వెల్లడించారు.

## మంగళగిరి లైబ్రరీ పనివేళల్లో మార్పు

**ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పని వేళలు**

**మంత్రి నారా లోకేష్‌కు పోటీ పరీక్షల అభ్యర్థుల కృతజ్ఞతలు**



మంగళగిరి, మేజర్ న్యూస్ : ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి పట్టణంలోని శివాలయం రోడ్డులో ఉన్న గ్రంథాలయం పని వేళల్లో మార్పులు చేశారు. పోటీ పరీక్షల అభ్యర్థుల అభ్యర్థన మేరకు పని వేళల్లో మార్పు చేశారు. ఇకపై ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు లైబ్రరీ తెరిచి ఉంచనున్నారు. పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఆ పని వేళలు చాలా సౌకర్యంగా ఉంటుంది. దీనితో తమ సమస్యను గుర్తించి లైబ్రరీ పని వేళల్లో మార్పులు చేయడం పట్ల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు, విద్యార్థులు, నిరుద్యోగులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు తరలి వెళ్లిన దుగ్గిరాల మండల ఉపాధ్యాయులు




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : కాకినాడలో నాలుగు రోజులు పాటు జరుగునున్న, యు టి ఎఫ్ స్వర్ణోత్సవాలు.కు దుగ్గిరాల మండలం నుండి 20 మంది ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ, యూటీఎఫ్ లక్ష్యాలని సంఘం రాష్ట్ర నాయకులు మల్లేశ్వరరావు ,మండల అధ్యక్షురాలు కామాక్షి తే జిల్లా కోశాధికారి ఎండి గయాసుదొ. లా.అన్నారు. కాకినాడలో నాలుగు రోజులు పాటు జరుగును.న్న స్వర్ణోత్సవాలకు తరలి వెళ్లినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, అందరీ. బాధ్యతగా తెలిపారు. హక్కులు బాధ్యతలు రెండిటిని సమ . చూడడం జరుగుతుందన్నారు. దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల హెచ్ఎం ఎస్ శోభాదేవి.తో పాటు పలువురు ఉపాధ్యాయులు తరలి వెళ్లారు.

## హిందూ ధర్మాన్ని కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలి : నరసింహారావు



మాచవరం, మేజర్ న్యూస్ : హిందూ ధర్మాన్ని కాపాడేందుకు అందరూ కలిసి పోరాడాలని రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు అన్నారు. ఆదివారం మాచవరం మండలం నుండి విజయవాడలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమానికి హిందూ సంఘాల వారు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. జెండా ఊపి వాహనాలను బస్సు, కార్ల ద్వారామాచవరం పిల్లోట్ల మోర్జంపాడు కొత్తపాలెం గాంధీ నగరం గ్రామాల నుండి ప్రత్యేక వాహనాల్లో విజయవాడ సభకు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం.. ఒకే మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఏర్పాటుకు కృషి



**జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షులు కె.గోవిందరావు**

మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ : ఒకే రాష్ట్రం...ఒకే మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఏర్పాటు కు కృషి చేస్తున్నట్లు గుంటూరు జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షులు కే గోవిందరావు తెలిపారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్ సమావేశము హాలులో ఆదివారం ఒకే రాష్ట్రం ఒకే మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షులు కే గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పలు మాజీ సైనికుల సంక్షేమ సంఘాలు ఉన్నాయని, ప్రస్తుతం అన్ని సంఘాలను ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఒకే మాజీ సైనిక సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో వైజాగ్ తదితర ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించామని చెప్పారు. రానున్న మూడు నెలల్లో ఒకే సైనిక సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తొలుత ఒక సన్నాహక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుం దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మాజీ సైనికుల సంక్షేమ సంఘం ధన్యవాదములు తెలియజేస్తూ తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలోమంగళగిరి వెటర్న్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి, బాపట్ల జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కటకం పూర్ణచంద్రరావు, రాజమండ్రి స్టేట్ నేవల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సూరి రెడ్డి శివకుమార్, కర్నూలు జిల్లా అధ్యక్షులు పేరయ్య చౌదరి, అనంతపురం జిల్లా అధ్యక్షులు పి.విశ్వేశ్వర రావు, కడప జిల్లా అధ్యక్షులు ఎస్ ఎస్ రాముడు, పెద్దలు నిమళ్ళ.నాగేశ్వరరావు, ఏపీ నాయుడు, అన్నె రామారావు, జి కోటేశ్వరరావు, అడపా శంకర్, సిహెచ్ వెంకట అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామి వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట మేజర్ న్యూస్: చిలకలూరిపేట శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను గౌరవ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ పత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి అనుగ్రహం ఉన్న ప్రజలందరూ అష్టైశ్వర్య భోగభాగ్యాలతో వుండాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త రాజా రమేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ట్రస్ట్ ప్రెసిడెంట్ పూసపాటి బాలాజీ పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మేలుకోసమే క్యాబినెట్ నిర్ణయాలు

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్**



గుంటూరు మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశం లో తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు తల్లికి వందనం 2025 విద్యా సంవత్సరం పాఠశాలలో తెరిచి లోపే అందజేయాలని తీసుకున్న నిర్ణయంతో విద్యార్థిని విద్యార్థుల కుటుంబాలు ఆనందంగా ఉన్నాయని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పథకాలను వరుసగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ఏ ఒక్క పథకం కూడా వదలకుండా అన్ని పథకాలను అమలు చేయటం లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు ఇప్పటికే దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు సిలిండర్లు మహిళలకు అందజేస్తున్నారని చెప్పారు అదేవిధంగా అన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచి పేదవారికి పట్టెడన్నం పెడుతున్నారని వివరించారు అదేవిధంగా ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన రాజధాని పనులు వేగవంతం చేసేందుకు మొదటి దశగా 60 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనితీరుకు నిదర్శనం అన్నారు ఇప్పటికే ఆ ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ చేసి పనులు చేపట్టారని చెప్పారు రోడ్లన్నీ చీకటి మయంగా అడవిని తలపించే విధంగా ఉన్న ప్రాంతాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతున్నారని ఇది కూటమి ప్రభుత్వ పనితీరుకు నిరసన అని తెలిపారు దశలవారీగా అన్ని పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

# బొప్పుడి గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభం




**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాల రూపురేఖలు మార్చివేస్తామని, రోడ్లు.. డ్రైనేజ్ లు.. కమ్యూనిటీ భవనాలు... తాగునీటి సౌకర్యంతో పాటు అన్నిరకాల వసతులతో రాష్ట్రంలోని గ్రామాలన్నీ కళకళలాడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలుతో కలిసి నియోజకవర్గంలోని బొప్పూడి గ్రామంలో 35.23 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సీసీ.రోడ్లు, డ్రైనేజ్ లు, అంగన్ వాడీ భవనం ప్రారంభించిన అనంతరం మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణదేవరాయలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ... అభివృద్ధికి మారుపేరు ముఖ్య మంత్రి చంద్రబాబని, తెలుగుదేశమంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే తెలుగుదేశమనే వాస్తవాన్ని ప్రజలు అంగీకరించాలన్నారు. బొప్పూడి గ్రామానికి గొప్ప చరిత్ర ఉందని ప్రధానిమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత మంత్రి లోకేశ్ సహా ఎందరో ప్రముఖులు ఈ గ్రామానికి విచ్చేసి ఇక్కడి అభివృద్ధిని చూశారన్నారు. గ్రామానికి సాగునీటి లిఫ్ట్ అందించామని బైపాస్ రహదారి అందుబాటులోకి

### పాల్గొన్న ఎంపీ లావు, ఎంఎల్ఏ ప్రత్తిపాటి

తీసుకొచ్చామని, గ్రామాభివృద్ధికోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ముందుకుసాగాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో పనిచేసేవారిని కాదని ఎక్కడినుంచో వచ్చినవారిని గెలిపించారని దాని ఫలితం ఇప్పటికీ అనుభవిస్తున్నా మన్నారు. అంతా సక్రమంగా జరిగితే ప్రధాని మోదీ చేతులమీదుగా చిలకలూరిపేట బైపాస్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. బైపాస్ నిర్మాణానికి భూములిచ్చిన ప్రతి రైతుకి న్యాయం చేసే తీరుతామని తాను.. ఎంపీ ఇద్దరం రైతుల పక్షమేనని పుల్లారావు స్పష్టం చేశారు. అరక దున్ని వ్యవసాయం చేసిన నాకంటే రైతుల బాధలు ఎవరికీ గొప్పగా తెలియవన్నారు. బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి త్వరలోనే కేంద్రప్రభుత్వం కొత్త విధివిధానాలు ఖరారు చేయనుందని అవి రహదారుల నిర్మాణానికి భూములిచ్చే రైతులకు న్యాయం చేసేవిగానే ఉంటాయన్నారు. తాను గానీ ఎంపీ గానీ గత పాలకుల్లా ఓట్లు వేయించుకొని ఇంట్లో పడుకునే వాళ్లం కాదని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు బొప్పూడి గ్రామాభివృద్ధికి చేయాల్సిందంతా చేస్తామన్నారు. బొప్పూడి ఆంజనేయస్వామి గుడి కంటే మిన్నగా కొండపై ఉన్న వేంకటేశ్వరస్వామి గుడిని అభివృద్ధి చేస్తామని అవసరమైతే టీటీడీని సంప్రదించి నిధులు సమకూరుస్తామని పుల్లారావు చెప్పారు. అమృతధార, జల్ జీవన్ మిషన్ పథకాల్లో భాగంగా బొప్పూడిలో ప్రతిఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే ప్రాజెక్ట్ ను కూడా త్వరలోనే అమల్లోకి తెస్తామన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే తమను అభివృద్ధి చేయమని వారు అడగడం సబబేనని కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత పాలకుల అవినీతి వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని నరసరావు పేట ఎంపీ కృష్ణ దేవరాయలు తెలిపారు. బొప్పూడి గ్రామంలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా రాష్ట్రానికి కేంద్రం రూ.1200కోట్లు మంజూరు చేసినట్టు ఎంపీ తెలిపారు. సాగర్ నుంచి నీరు నేరుగా బొప్పూడి గ్రామంలోని వాటర్ హెడ్ ట్యాంక్ కు వచ్చేలా ఏర్పాటుచేస్తామన్నారు. గ్రామస్తులు అడిగిన కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై కూడా దృష్టి పెడతామని ఎంపీ చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఇప్పటికీ కొన్ని గ్రామాలకు సరైన తాగునీరు లేకపోవడం నిజంగా బాధాకరమన్నారు. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామానికి అవసరమైన కనీస సౌకర్యాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని కృష్ణ దేవరాయలు స్పష్టంచేశారు.

# రేపటి నుంచి వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్

### పలనాడు జిల్లాలో ఐదు టీములు

**వినుకొండ మేజర్ న్యూస్ :** ఏపీలో ఈనెల 6 నుంచి వికలాంగుల పెన్షన్స్ వెరిఫికేషన్ జరగనుంది. దానిలో భాగంగానే పలనాడు జిల్లాలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు సోమవారం నుంచి పెన్షన్ల వెరిఫికేషన్ కొరకు డాక్టర్లతో కూడిన టీమ్లను ఏర్పాటు చేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బాలు నాయక్ , జిల్లా వైద్య శాఖాధికారి రవి మరియు జిల్లా కో ఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ రంగారావుల అధ్వర్యంలో ఐదు టీమ్ లుగా డాక్టర్లను అన్ని మండలాలకు వెరిఫికేషన్ చేయటకు కేటాయించారు.

**తేదీలు వారీగా...**

జనవరి 6వ తేదీన నరసరావుపేట మున్సిపాలిటీ, వినుకొండ మున్సిపాలిటీ, పిడుగురాళ్ళ మండలం, కారంపూడి మండలం, అమరావతి మండలాలు, 7వ తేదీన నరసరావుపేట మండలం, వినుకొండ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, మాచర్ల మండలం, క్రోసూరు మండలాలు. 8వ తేదీన



రొంపిచర్ల మండలం, ఈపూరు మండలం, దాచేపల్లి మండలం, మాచర్ల మున్సిపాలిటీ, బెల్లంకొండ మండలాలు. 16వ తేదీన చిలకలూరిపేట మండలం, బొల్లాపల్లి మండలం, గురజాల మండలం, వెల్దుర్తి మండలం, పెదకూరపాడు మండలాల. 17వ తేదీన చిలకలూరిపేట మున్సిపాలిటీ, నూజండ్ల మండలం, మాచవరం మండలం, రెంటచింతల మండలం, అచ్చంపేట మండలాలు. 18వ తేదీన నాదెండ్ల మండలం, శావల్యా పురం మండలం, సత్తెనపల్లి మండలం, దుర్గి మండలాలు. 21వ తేదీన యడ్లపాడు మండలం, సత్తెనపల్లి మున్సిపాలిటీ, 22వ తేదీన రాజుపాలెం మండలం. 23వ తేదీన ముప్పాళ్ళ మండలం. 28వ తేదీన నకరికల్లు మండలంలోని బెడ్ రిడెన్ పేషెంట్లను,వికలాంగులను మండలాల్లోని లబ్ధిదారుల వద్దకు వచ్చి డాక్టర్లు పరీక్షలు చేస్తారు. కనుక మండల అభివృద్ధి అధికారులు మరియు మునిసిపల్ కమిషనర్ లు అందరూ తమ పరిధిలోని ఎన్టీఆర్ భరోసా ఫించన్ హెల్త్, వికలాంగుల, బెడ్ రిడెన్ లబ్ధిదారులను అందుబాటులో ఉంచగలరు. ఈ కార్యక్రమానికి సంబంధించి అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు మునిసిపల్ కమిషనర్ లు డాక్టర్ల కు సిబ్బందిని మరియు ఫించన్ లబ్ధిదారులను అందుబాటులో ఉంటారు.

## సీఎన్ఆర్ హ్యాండ్లూమ్స్‌ను సందర్శించిన చినజీయర్ స్వామి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని తెనాలి ఫ్లైఓవర్ వద్ద గల సీఎన్ ఆర్ హ్యాండ్లూమ్స్ ను ఆదివారం చిన జీయర్ స్వామి సందర్శించి విశేష పూజలు నిర్వహించారు. తొలుత స్వామి వారికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం భక్త జనుల సమక్షంలో చిన జీయర్ స్వామి కి పాద పూజ నిర్వహించారు. స్వామి వారి రాకతో అక్కడున్న ప్రతి ఒక్కరూ జై శ్రీమన్నారాయణ అంటూ ఆశీర్వాదాన్ని తీసుకొని మంగళగిరి ప్రాంతానికీ అదృష్టంగా భావిస్తూ పులకరించారు. సీ ఎన్ ఆర్ హ్యాండ్లూమ్స్ కు స్వామీజీ విచ్చేయడం గొప్ప వరం అని ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి మంగళగిరి పట్టు వస్త్రాల ప్రత్యేకతనూ, మంగళగిరి చేనేత వస్త్రాల విశిష్టతను తెలుసుకుని హ్యాండ్లూమ్స్ వారు స్వంతంగా తయారు చేస్తున్న మంగళగిరి పట్టు, మంగళగిరి కాటన్, మరియు హాండ్లూమ్ వస్త్రాలను పరిశీలించారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**డిఎస్పి షేక్ అబ్దుల్ అజీజ్**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే వెళ్లి ఆయా ప్రాంతాలలో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లుగా డిఎస్పి షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. గుంటూరు ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం సాయత్రం ఈస్ట్ డీఎస్పీ షేక్. అబ్దుల్ అజీజ్ పర్యవేక్షణలో కొత్తపేట సీఐ ఎం . వీరయ్య తమ సిబ్బందితో కలిసి కొత్తపేట ఏరియాలోని రామిరెడ్డి తోట, ప్రకాష్ నగర్ ఏరియాలలో నివసించు వారితో మాట్లాడి అక్కడ సమస్యలు తెలుసుకొని చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించినట్లుగా వారు. అసాంఘిక కార్యకలాపాలు,చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని, ఏవైనా సమస్యలు ఉన్నాయెడల పోలీసు వారి దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరించబడు నని తెలిపారు.

## రజక నూతన కమిటీ ఎన్నిక



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు నందు గల శ్రీ కోదండ రామాలయం నందు మాచర్ల పట్టణ రజక నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది అందులో భాగంగా అధ్యక్షులుగా భీమవరపు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా దేవనపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మొగిలి వెంకట శ్రీనివాసరావు, ఉప కార్యదర్శిగా ఎద్దుల శ్రీనివాసరావు ట్రెజరర్‌గా తుపాకుల మల్లికార్జునరావు, గౌరవ సలహాదారుడిగా భీమవరపు లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు కందారపు లక్ష్మయ్య, ముదిన తిరుపతిరావు, స్వర్ణ వెంకయ్య భాగం హనుమంతరావు ఎన్నికైనారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని రజక సోదరులు ఆవుల మంద రామస్వామి, పగడాల వెంకటేశ్వర్లు, దేవనపల్లి శ్రీను, ముదిన్న వెంకటేశ్వర్లు, పెద్దారపు శ్రీనివాసరావు, ఉలవాల శంకర్, భీమవరపు లక్ష్మణ్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కరెంట్ అఫైర్స్

రౌండప్ 2024



- ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రామాలయం ఆస్ట్రేలియాలో నిర్మాణం కానుంది. దీని ఎత్తు 721 అడుగులు.
- భారత సంతతికి చెందిన తొమ్మిదేళ్ల వయసున్న ప్రీషా చక్రవర్తి 'ప్రపంచంలో తెలివైన విద్యార్థుల జాబితా'లో చోటు దక్కించుకున్నది. ఈ బాలిక అమెరికాలోని కాలిఫోర్నియాలో గ్రేడ్ 3 చదువుతున్నది.
- ప్రపంచంలో రెండవ ఉత్తమ నాన్ ఆల్కహాలిక్ పానీయంగా మసాలా ఛాయ్ ఎంపికైంది.
- ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న పేదరికం సమస్య అంత మొందాలంటే కనీసం మరో 200 ఏళ్లు అవసరమని ఆక్స్‌ఫాం నివేదిక వెల్లడించింది.
- దేశ రాజ్యాంగాన్ని మార్చేయాలని ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ పిలుపునిచ్చారు. దక్షిణ కొరియాను నెంబర్ వన్ శత్రుదేశంగా ఆ రాజ్యాంగంలో పేర్కోవాలని కిమ్ ఆదేశించారు.
- కొరియా ద్వీపకల్ప ఏకీకరణ సమయంలో నిర్మించిన రీయునిఫికేషన్ స్థూపాన్ని కూల్చివేయాలని కిమ్ పేర్కొన్నారు. నార్త్ కొరియా రాజధాని ప్యోంగ్ యాంగ్‌లో ఆ స్థూపాన్ని కిమ్ తండ్రి నిర్మించారు.
- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు. ఈ భూమ్మీద అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ ఉన్నప్పటికీ.. భద్రతా మండలిలో ఆ దేశానికి శాశ్వత సభ్యత్వం లేకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.
- విదేశాలకు చెందిన సంపన్న పెట్టుబడిదారులకు ఇచ్చే 'గోల్డెన్ వీసా' కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు ఆస్ట్రేలియా ప్రకటించింది.
- అంగారక గ్రహంపై పరిశోధనలకు మూడేళ్ల క్రితం అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ పంపిన, ఇతర గ్రహంపై ఎగిరిన తొలి హెలికాప్టర్‌గా చరిత్ర సృష్టించిన 'ఇంజెన్యూటీ' ప్రస్తుతం ఎగరలేని స్థితిలో ఉన్నట్టు నాసా ప్రకటించింది. ఈ నెల 18న దీన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేస్తుండగా రోటర్ బ్లేడ్లు దెబ్బతినడమే ఇందుకు కారణమని వెల్లడించింది. 'పర్సెవరెన్స్' రోవర్ ద్వారా 2021 ఫిబ్రవరిలో అంగారక గ్రహంపైకి చేరిన ఈ హెలికాప్టర్ ఇప్పటివరకు అరుణ గ్రహ వాతావరణంలో 72 సార్లు ఎగిరింది.
- మహిళను దారుణంగా చంపిన కేసులో అమెరికాకు చెందిన కెన్నెత్ యుగెన్ స్మిత్ (58) కి తొలిసారిగా నైట్రోజన్ గ్యాస్ ద్వారా మరణ శిక్ష అమలుచేశారు.
- స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటును ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యతిరేకించడాన్ని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తప్పుబట్టారు.
- సామాజిక మాధ్యమం వినియోగంపై మార్గదర్శకాలు జారీచేసిన తొలి అమెరికన్ నగరంగా న్యూయార్క్ నిలిచింది. అమెరికాలోని న్యూయార్క్ సోషల్ మీడియాను పొగాకు, గన్స్‌లాగా ప్రజారోగ్యానికి ప్రమాదకరం అని అధికారికంగా ప్రకటించింది.
- ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు.
- మహిళల సింగిల్స్ ఫైనల్లో సబలెంక (బెలారస్) 6–3, 6–2తో జెంగ్ (చైనా)పై విజయం సాధించింది.
- భారత సీనియర్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న లేటు వయసులో గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన పురుష టెన్నిస్ ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల డబుల్స్ ఫైనల్లో బోపన్న–మాథ్యూ ఎబ్డెన్ జంట 7–6 (7/0), 7–5తో సిమోన్ బొలెల్లి–అండ్రె వావ్‌సోరీ (ఇటలీ) ద్వయంపై గెలిచింది.
- భారత్ నుంచి అత్యధిక గ్రాంట్లు, రుణాలు పొందిన దేశంగా భూటాన్ నిలిచింది.
- చందమామ అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియ ఫలితంగా కుంచించుకుపోతున్నట్లు తేలింది. కొన్ని లక్షల సంవత్సరాల కాలంలో చందమామ దాదాపు 150 అడుగుల మేర చిక్కిపోయాడని తాజా అధ్యయనంలో వెల్లడైంది.
- ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ మైనపు బొమ్మను న్యూయార్క్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ఆవిష్కరించారు.
- స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్ మనిషి మెదడులో విజయవంతంగా చిప్‌ను ఇన్‌స్టాల్ చేసింది. మనిషి శక్తి సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు పార్కిన్‌సన్ వంటి వ్యాధులను నివారించేందుకు మానవుడి మెదడులో చిప్ అమర్చినట్లు టెస్లా సీఈవో ఎలాన్‌మస్క్ తెలిపారు.
- తోషఖానా అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీకి కోర్టు 14 ఏళ్ల జైలుశిక్షను విధించింది.
- అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) చంద్రుడిపై వ్యోమగాములను పంపేందుకు ఆర్టెమిస్ -3 మిషన్‌ను 2026లో ప్రయోగిస్తామని ప్రకటించింది.
- ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో లగ్జరీ వస్తువుల కంపెనీ ఎల్‌వీఎంహెచ్ చైర్మన్, సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్ (74) మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు.
- పాకిస్తాన్ పర్యటనకు వెళ్లిన భారత డేవిస్ కప్ జట్టు 3–0 తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసి చరిత్ర సృష్టించింది.
- ఇరాన్ సహకారంతో సముద్రంలో వాణిజ్య నౌకలపై పదేపదే దాడులకు తెగబడుతున్న హౌతీ తిరుగుబాటు దారులను అణచేందుకు అమెరికా, బ్రిటన్ యెమెన్‌లో హౌతీ రెబల్స్‌కు చెందిన 36 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశాయి.
- 115 దేశాలకు చెందిన క్యాన్సర్ రిపోర్టును డబ్ల్యూహెచ్‌వో రిలీజ్ చేసింది. కేవలం 39 శాతం దేశాలు మాత్రమే క్యాన్సర్ చికిత్స గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల మందిలో కొత్తగా క్యాన్సర్‌ను గుర్తించారు. 97 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు.
- ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ భారత పర్యటనతో చైనా అప్రమత్తమైంది. భారత్ – ఫ్రాన్స్ మధ్య సంబంధాలు బలపడుతున్న తరుణంలో మాక్రాన్‌ను తన వైపు తిప్పుకునేందుకు చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు
- గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్ (82) విండ్‌హూక్‌లో కన్నుమూశారు.
- ప్రపంచవ్యాప్తంగా నమోదు అవుతున్న మరణాల్లో 24% పర్యావరణ మార్పుల కారణంగానే జరుగుతున్నాయి అని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది.
- వెయ్యి డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకునే మెటీరియల్‌ను కొరియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ పరిశోధకుల బృందం అభివృద్ధి చేసింది. విమాన యానం, అంతరిక్ష ప్రయోగాలు, సోలార్ ప్యానెల్ తయారీ.. తదితర వాటిల్లో కొత్త మెటీరియల్ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. టంగ్‌స్టన్, నికెల్, టైటానియం నైట్రేడ్ లోహాలతో తయారైన ఈ కొత్త మెటీరియల్.. అత్యధిక వేడి, అతినీలలోహిత కిరణాల రేడియోషన్‌ను తట్టుకోగలదని పరిశోధకుల బృందం తెలిపింది.
- భారతీయులకు వీసా మినహాయింపు ఇచ్చే దేశాల జాబితాలో తాజాగా ఇరాన్ చేరింది.
- ఆఫ్రికన్ దేశం జాంబియా కలరా కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది.
- ఆస్ట్రేలియా సెనేట్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి వ్యక్తిగా వరుణ్ ఘోష్ రికార్డు సృష్టించారు.
- ప్రపంచంలోనే తొలి త్రీడీ ప్రింటెడ్ బ్రెయిన్ కణజాలాన్ని అమెరికా సైంటిస్టులు ఆవిష్కరించారు. ఇది మనిషి మెదడులోని సహజ కణజాలం లాగా పనిచేయగలదు.
- పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ గ్రామీ మ్యూజిక్ అవార్డుల్లో బెస్ట్ ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును నాలుగోసారి కైవసం చేసుకున్నది. గ్రామీ అవార్డుల ప్రదానోత్సవంలో మిడ్‌నైట్స్ ఆల్బమ్‌కు ఆ అవార్డు దక్కింది.
- దక్షిణ గాజా నగరం రఫాలో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో 44మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.
- చిన్నారిపై లైంగిక దాడి జరిగిన కేసులో ఓ నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. ప్రతిపక్షాల విమర్శలతో ఆ దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ తన పదవికి రాజీనామా చేశారు.
- అండర్–19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియావిశ్వవిజేతగా నిలిచింది.
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని నగరం అబుదాబికి సమీపంలో హిందూ దేవాలయాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. హిందూ మతంలోని వైష్ణవుడైన స్వామి నారాయణ సంప్రదాయానికి చెందిన బోచసన్యాసి అక్షర్ పురుషోత్తం స్వామి నారాయణ సంస్థ (బీఏపీఎస్) ఈ ఆలయాన్ని నిర్మించింది. ఇది అబుదాబిలో తొలి రాతి హిందూ దేవాలయం కావడం విశేషం. భారత్, అరబ్ దేశాలు సంయుక్తంగా ఈ ఆలయాన్ని నిర్మించాయి. ఈ ఆలయంలో నిర్మించిన ఏడు శిఖరాలు యూఏఈలోని ఏడు ఎమి రేట్స్‌కు ప్రతిరూపాలు. నాగరా సంప్రదాయ శైలిలో దీన్ని నిర్మించారు. ఈ ఆలయం ఎత్తు 108 అడుగులు, పొడవు 262 అడుగులు, వెడల్పు 180 అడుగులు. బయటి ముఖభాగంలో రాజస్థాన్ నుంచి తెచ్చిన గులాబీ ఇసుక రాయిని ఉపయో గించగా లోపలి భాగంలో ఇటాలియన్ పాలరాతిని ఉపయోగించారు. ఈ ఆలయంలో రెండు కేంద్ర గోపురాలున్నాయి. డోమ్ ఆఫ్ హార్మోని, డోమ్ ఆఫ్ పీస్‌గా వీటిని పేర్కొంటున్నారు.
- ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ బిన్ జాయేద్ అల్ నయూఏఈలో యూపీఐ రూపే కార్డు సేవలను ప్రారంభించారు.
- అవినీతి కేసులో పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టా తన పదవికి రాజీనామా చేశారు.
- అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు న్యూయార్క్ జడ్జి 355 మిలియన్ల డాలర్లు (దాదాపు 2900 కోట్లు)జరిమానా విధించారు. తప్పుడు ఆర్థిక పత్రాలతో బ్యాంకులను మోసం చేసిన కేసులో న్యూయార్క్ జడ్జి ఈ తీర్పును వెలువరిచారు.
- రఫా పట్టణంపై దాడులకు ఇజ్రాయెల్ దళాలు సన్నాహాలు చేస్తుండటంతో ఈజిప్ట్ అప్రమత్తమైంది. దక్షిణ గాజా సరిహద్దుల్లో భారీ గోడను నిర్మిస్తున్నది.
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బద్ధ విరోధి, ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నావల్నీ అనుమానాస్పద రీతిలో మృతి చెందారు.
- అంతరిక్ష ప్రయోగాల్లో ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహిస్తున్న నాసా, తాజాగా చంద్రుడిపైకి మరో ల్యాండర్ 'ద ఒడిస్సే'ను పంపింది.
- నెదర్లాండ్స్ మాజీ ప్రధాని డ్రయెస్ వ్యాన్ అగ్ట్, ఆయన భార్య ఇజెనీ ఈ నెల 5న వారు నిజ్‌మెజెన్‌లో కారుణ్య మరణం పొందినట్టు అగ్ట్ ప్రారంభించిన మానవహక్కుల సంఘం వెల్లడించింది.
- అంతరిక్షంలో అణ్వాయుధాలను మోహరించేందుకు రష్యా ప్రణాళికలు వేస్తున్నట్లు అమెరికా పేర్కొన్నది. జాతీయ భద్రతకు ఇది తీవ్ర విఘాతమనీ, అమెరికా శాటిలైట్ వ్యవస్థను రష్యా అంతరిక్ష అణ్వాయుధం ప్రమాదంలో నెట్టివేస్తుందని, అంతరిక్షంలోని కమ్యూనికేషన్, నిఘా వ్యవస్థ ధ్వంసం అయ్యే అవకాశాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు.
- మహిళల టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా ప్లేయర్ అనాబెల్ సథర్‌లాండ్ (256 బంతుల్లో 210 పరుగులు, 27 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ చేసింది.
- యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన దేశాధినేతల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. భారతదేశంలో 78 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుకుంటుండగా.. 18 శాతం మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో ప్రెసిడెంట్ మాన్యుయెల్ లోపేజ్ ఒబ్రాడోర్ నిలిచారు. ఆయన నాయకత్వాన్ని 65 శాతం మంది ప్రజలు ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది తిరస్కరిస్తున్నారు. ఆ తర్వాత 63 శాతం రేటింగ్‌తో అర్జెంటీనా ప్రధాని జావీర్ మిలే మూడో స్థానంలో, 52 శాతం రేటింగ్‌తో పోలాండ్‌కు చెందిన డొనాల్డ్ టస్క్ నాలుగో స్థానం, స్విట్జర్లాండ్ ప్రధాని వియోలా అమ్‌హర్డ్ 51 శాతం రేటింగ్‌తో ఐదో స్థానంలో నిలిచారు. బ్రెజిల్‌కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా ఆరు, ఏడు స్థానాల్లో నిలిచారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ జాబితాలో 11వ స్థానంలో నిలిచారు
- ఉక్రెయిన్‌లోని అవదివ్కా పట్టణం మొత్తాన్ని రష్యా బలగాలు స్వాధీనంలోకి తెచ్చుకున్నాయని రష్యా రక్షణ శాఖ మంత్రి సెర్గీ షోయిగు ప్రకటించారు.
- ప్రపంచంలో తొలిసారిగా కలపతో తయారుచేసిన ఉపగ్రహాన్ని త్వరలో ప్రయోగించేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా), జపాన్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీ(జాక్సా) ప్రణాళికలు రూపొందించాయి.
- మెదడు సంకేతాల్ని చదివే ఒక స్మార్ట్‌బ్యాండ్‌ను తీసుకొస్తున్నట్టు ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించారు.
- ప్రపంచంలోనే అతి పొడవైన వ్యక్తి సుల్తాన్ కోసెన్(8 అడుగుల 2.8 అంగుళాలు), పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే(2 అడుగుల 0.75 అంగుళాలు) అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుర్కియేకు చెందిన సుల్తాన్, భారత్‌కు చెందిన జ్యోతి ఒక ప్రాజెక్టుపై చర్చించేందుకు కలిశారు.
- అవినీతి కేసులో పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టా తన పదవికి రాజీనామా చేశారు.

# ఘనంగా జరిగిన ప్రపంచ నాస్తిక మహాసభలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైద్యులు డాక్టర్ జి. సమరం నేతృత్వంలో ఈనెల 4, 5 తేదీలలో విజయవాడలోని నాస్తిక కేంద్రంలో ప్రపంచ నాస్తిక మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంపై లోక్ సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్. జయ ప్రకాష్ నారాయణ ఐఏఎస్ రిటైర్డ్ అధ్యక్షతన జరిగిన చర్చా గోష్టి కార్యక్రమంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిందని, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు కుబేరుల మధ్య పోటీగా కొనసాగుతుందని, ప్రధాన రాజకీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్ ప్రజలను కులాల వారీగా విభజించారని, రాష్ట్రంలో నెలకొని ఉన్న నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం, అసమానతలపై దృష్టి సారించకుండా పాలన కొనసాగుతుందని, చట్ట సభలకు ఎన్నికైన వారు అవినీతిపరులుగా మారి వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో సమాజం గురించి ఆలోచించే సేవా తత్పరులు, మానవతావాదులు, ప్రజాస్వామ్య వాదులతో బలమైన ప్రత్యామ్నాయ శక్తి ఉద్భవించాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచ భూభాగంలో 2.4 శాతం మాత్రమే ఉన్న భారతదేశం ప్రపంచ జనాభాలో 18 శాతంగా ఉన్న వాస్తవాన్ని తెలుపుతూ ప్రపంచ జనాభాలో భారత్ అగ్రగామిగా ప్రథమ స్థానానికి చేరిందని, ప్రతి సంవత్సరం 1.4 కోట్ల మంది అదనంగా భారత్ లో చేరుతున్న సందర్భంలో కొంతమంది రాజకీయనేతలు, మతోన్మాదులు ఇంకా పిల్లలను కనండి అంటూ పదే పదే ఉద్బోధిస్తున్నారని విమర్శించారు. దక్షిణ కొరియా, జపాన్, జర్మనీ లాంటి దేశాలతో భారతదేశాన్ని పోల్చకూడదని డాక్టర్ జయప్రకాష్ నారాయణ పేర్కొంటూ భారత దేశంలో జనాభా నియంత్రణను కొనసాగించాలన్నారు. దేశవ్యాప్తంగా 250 మంది ప్రతినిధులు నాస్తిక మహాసభలకు హాజరై అనేక సామాజిక అంశాలపై అవగాహన పెంచుకున్నారు.

# తల్లితండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సమాజంలో కీలక పాత్ర యువతదనే, సమాజంలో మార్పు తీసుకొచ్చే శక్తి యువతకు ఉన్నదని, అటువంటి యువత మాదక ద్రవ్యాల వినియోగంతో వారి జీవితాలు నిర్వీర్యం అయిపోతున్నాయని, పిల్లల నడవడిక పై దృష్టి పెట్టి వారిని గంజాయి అనే మహమ్మారి నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రుల మీద ఉన్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆదివారం శ్రీనివాసరావుతోటలో కొంతమంది యువకులు గంజాయి, హెరాయిన్ తాగుతూ ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తున్నారన్న విషయాన్ని స్థానిక ఎన్డీయే కూటమి నేతలు ఎమ్మెల్యే మాధవి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా 60 అడుగుల రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంతంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలను ఆదివారం ఆమె పరిశీలించారు. స్థానిక ప్రజల్ని కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మహిళలు





మాట్లాడుతూ రాత్రి అవుతుంటే భయం వేస్తుందని, ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందంటూ ప్రజలు తమ గోడును ఎమ్మెల్యేకు వెళ్ళ బుచుకున్నారు. వాటర్ ట్యాంక్ ప్రహరి గోడ ఎత్తు తక్కువగా ఉండటంతో గోడ దూకి లోపలికి వచ్చి తమని ఇబ్బంది పెడుతున్నారని అక్కడ విధులు నిర్వహిస్తున్న వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి , మాదక ద్రవ్యాల సరఫరాపై ఉక్కుపాదం మోపిందన్నారు. గంజాయి వినియోగం గతంలో కన్నా తగ్గిందని , క్షేత్రస్థాయిలో అరికట్టేందుకు పోలీసులు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా విద్యార్థులు , యువకులు చెడు అలవాట్లకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులపై ఉందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ గంజాయి బ్యాచ్ ని సహించేది లేదని గళ్ళా మాధవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లహరి, షేక్ నాగుర్ వలి, షర్ఫుద్దీన్, రామారావు, అప్పిసెట్టీ రంగా, చింతకాయల సాయి, ఖర్జూర శ్రీను, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా - 40 మందికి స్వల్ప గాయాలు





**నర్సరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, కోటప్పకొండ సమీపంలో ఈటీ జంక్షన్ వద్ద ఆదివారం బస్సు బోల్తా. పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 40 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రయాణికులు ప్రకాశం జిల్లా, తర్లుపాడు, మార్కాపురంకి చెందిన వారిగా సమాచారం.. వీరంతా గన్నవరంలోని హైందవ శంఖారావానికి వెళ్ళి వస్తున్నట్లు తెలుస్తోంది.. స్టీరింగ్ ప్రమాదవశాత్తు విరిగిపోవడంతో బస్సు అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. క్షతగాత్రులను కొందరిని చిలకలూరిపేట, మరి కొందరిని నరసరావుపేట ఆసుపత్రులకు తరలించారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## మండల కేంద్రమైన నకరికల్లులో ప్రముఖ టిడిపి నాయకులు మైలవరపు కోటేశ్వరావు రాజీనామా



**మేజర్ న్యూస్ నకరికల్లు :** తెలుగుదేశం పార్టీ మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ఉన్న మైలవరపు శివకోటేశ్వరరావు తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీకి ఎన్ని ముక్కలాగా మేము ఎంతో కష్టపడి పార్టీ కోసం ఎన్నో కార్యక్రమాలు చేసాము ఈరోజు నా వ్యక్తిగత కారణాలవల్ల నా యొక్క పదవిని రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. ఆయన రాజీనామా పై కొంతమంది టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుపార్టీ కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిన వ్యక్తులు ఈరోజు పార్టీ నాయకులు చాలా బాధాకరమని అలాంటి నాయకులను గుర్తించకపోవడం ఈ రాజీనామాలు అని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఈతకు వెళ్ళి గల్లంతైన బాలకుటీర్ విద్యార్థులు

### మృతిచెందిన చరణ్ అనే విద్యార్థి



**పల్నాడు, మేజర్ న్యూస్ :** సత్తనపల్లి పట్టణంలోని నాగార్జునసాగర్ కాలువలో ఈతకు వెళ్లి గల్లంతైన ఇద్దరూ రాఘవేంద్ర బాల కుటీర్ విద్యార్థులు. స్థానికులు పోలీసుల సహాయంతో గల్లంతయి మృతిచెందిన చరణ్ అనే విద్యార్థిని బయటికి తీసిన స్థానిక పోలీసులు స్థానికులు విద్యార్థి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాలువలో గల్లంతైన విషయాన్ని తెలుసుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, ప్రమాదాన్ని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ అరెస్ట్..!



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తురక కిషోర్ ను హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు. కిషోర్ గత వైసిపి ప్రభుత్వం లో అనేక అరాచకాలకి పాల్పడి పలు కేసులలో నిందితుడిగా ఉన్నాడు. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లిన కిషోర్ అప్పటినుండి పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్న కిషోర్‌ను పోలీసులు ఈరోజు హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి నేతలు బొండాఉమా ,బుద్ధ వెంకన్నల పై మాచర్ల పట్టణంలో దాడి చేసి న కేసులో ప్రధాన నిందితుడు. డిసెంబర్ 16 ,2022 న తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి పై దాడి చేసిన కిషోర్, దాడి అనంతరం మాచర్ల పట్టణం లో వైసీపీ నాయకులను వెంటబెట్టుకొని టిడిపి ఆస్తులను, పార్టీ కార్యాలయం వాహనాలని ధ్వంసం చేసిన ఘటనలలో ప్రధాన నిందితుడు. 2024 మే నెలలో జరిగిన సాధారణ ఎన్నికలలో మాచర్ల నియోజకవర్గం లో పోలింగ్ రోజున పలు హింసకాండలో ప్రధాన నిందితుడు. రెంటచింతల మండలం పాలువాయి గేటు లో పోలింగ్ రోజు అక్కడ ఏజెంట్గా ఉన్న నంబూరు శేషగిరిరావుపై దాడి చేసి గాయపరిచిన సంఘటనలో ప్రధాన నిందితుడు అలాగే మాచర్ల పట్టణం పీడబ్ల్యుడి కాలనీలో టిడిపి నేత ఎనుముల కేశవరెడ్డి ఇంటిపై విధ్వంసానికి పాల్పడి పలువుని గాయపరిచిన సంఘటనలో ప్రధాన సూత్రధారి. పోలింగ్ మరుసటి రోజు కారంపూడి పట్టణంలో సీఐ నారాయణస్వామి పై దాడి చేసి ,విధ్వంసానికి పాల్పడి టిడిపి కార్యాలయం ,తెలుగుదేశం నాయకుల వాహనాలు ధ్వంసం చేసి, వారి ఇళ్లను లూటీ చేసిన కేసులో ప్రధాన నిందితుడు.

# వెలుగూరి హయాంలోనే గీతా మందిరానికి కొత్త వెలుగు

**గుంటూరు మేజర్ న్యూస్ :** గీతా మందిరానికి పూర్వ వైభవం తెచ్చిన ఘనత వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ సొంతమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు ప్రశంసించారు. ఛైర్మన్‌గా ఆర్యవైశ్యుల సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టేలా గీతా మందిరాన్ని ఆయన కొత్త వెలుగులతో తీర్చిదిద్దారని అభినందించారు. అర్ అగ్రహారంలో ఆదివారం గీతా మందిరం చైర్మన్ వెలుగూరి అభయ రత్న ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు ఇతర కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నేతలు, ఆర్యవైశ్య ప్రముఖులతో కలిసి సంయుక్తంగా రత్నప్రసాద్ పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. అనంతరం రత్నప్రసాద్‌ను శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీనికి ముందుగా శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారి



దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి, కావటి శివ నాగ మనోహర్ నాయుడు మాట్లాడుతూ, పదవులు ఆశించకుండా పార్టీలో తనకు అప్పగించిన పనిని

### రత్నప్రసాద్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్

చిత్తశుద్ధితో చేసుకుంటూ ముందుకు సాగడమే రత్నప్రసాద్ నైజమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు టీఎల్వీ వీరాంజనేయులు, దేవరశెట్టి చిన్ని, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, అచ్చాల వెంకటరెడ్డి, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, వెంకటరమణ, బాబు, గంగాధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విజయమ్మ, సత్యవతి, ఓర్చు శ్రీనివాసరావు, కొత్తపేట సతీష్, రేజేటి నవీన్, పలు కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# నలుగుర్ని బలి తీసుకున్న ఆరోగ్యసహాయకుల తొలగింపు వ్యవహారం!

- నెల రోజులైనా నేటికీ పునర్నియామకం కోసం ఎదురుచూపులే...
- మరెవ్వరూ బలికాక ముందే తక్షణ చర్యలు తీసుకోండి మహాప్రభో!
- ముఖ్యమంత్రికి వేడుకోలు లేఖ రాసిన కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ నేత జీ.వీ.వీ.ప్రసాద్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్యసహాయకులను ఉద్యోగాల నుంచి తొలగించి నేటికి నెల రోజులయ్యాయి. సరిగ్గా నెల క్రితం ఇదే రోజు డిసెంబర్ 5 వ తేదీ 920 మంది ఆరోగ్యసహాయకుల పాలిట అత్యంత విషాదకరమైన రోజు. ఉద్యోగాల నుంచి తొలగించి నెల దాటినా వీరి పునర్నియామకంపై నేటికీ స్పష్టత లేదు. ఇటు ప్రభుత్వం నుంచి కానీ, అటు సంబందిత వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల నుంచి కానీ ఎటువంటి ప్రకటన రాకపోవడం బాధితవర్గాన్ని ఎంతో ఆందోళనకు గురిచేస్తుంది. ఇదే విషయమై ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడుకి ఆదివారం లేఖ రాసారు. ఉద్యోగాలు కోల్పోయిన వారంతా యాభై ఏళ్ళు వయస్సు పైబడ్డ వారేనని, ఈ వయస్సులో ఏళ్ల తరబడి నమ్ముకుని చేస్తున్నా ఉద్యోగం ఉన్నపళంగా పోతే మా బ్రతుకులేమిటన్న శేష ప్రశ్నలతో వారంతా కుప్పకూలిపోతూ, ఉద్యోగాలు కోల్పోయామన్న బాధ, వేదనతో ఇప్పటికే రాష్ట్రంలో నలుగురు బలైపోయిన సంగతిని ఈ సందర్భంగా ప్రసాద్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా కలుగజేసుకుని, హైకోర్టు తుది తీర్పుకు అనుగుణంగా మెరిట్ ఆధారంగా తిరిగి ఆరోగ్యసహాయకుల పునర్నియామకం త్వరితగతిన చేపట్టాలని అభ్యర్ధించారు. తిరిగి ఉద్యోగాల రాక కోసం జీవన్మరణ సమస్యగా చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఉద్యోగాలు కోల్పోయిన అందరికీ పునర్జన్మ కల్పించాలని ముఖ్యమంత్రిని ప్రసాద్ కోరారు.

# దుగ్గిరాల మండల గ్రామాల్లో జోరుగా మద్యం అమ్మకాలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలోని 18 గ్రామాలకు సంబంధించింది ఐదు షాపులు ఉండగా వాటికి మూడింతలు అధికంగా మద్యం షాపులు ప్రతి గ్రామాన వీధి వీధినా వెలసి అమ్మకాలు జోరందుకుంటున్నాయి. సమయం సందర్భం లేకుండా మద్యం అమ్మకాలు నిర్వహించడంతో మందుబాబులు రోడ్ల వెంట చిందులు వేస్తున్నారు. మండలంలో షాపులు పొందిన యజమానులుకి అనుకున్న విధంగా అమ్మకాలు తగ్గిన మీదట తమ అనుకూల వర్గాల ద్వారా బెల్ట్ షాపుల్ని ప్రోత్సహించి అధిక ధరలకు. అమ్ముతున్నారంటూ మందుబాబులు లబోదిబోమంటున్నారు .గ్రామంలో ప్రతిచోట గుట్కా ,కైని మద్యం సీసాలు దొరుకుతున్నాయని, ఇటు పోలీసులు గాని అటు ఎక్సైజ్ అధికారులు గానీ దాడులు నిర్వహించ పోవడంతో మద్యం షాపులకు అదురు బెదురు లేకపోవడంతో విచ్చలవిడిగా అమ్మకాలు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నార.0 టూ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్ముచున్నారన్న సమాచారం ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగు తున్నాయని ప్రజలు మందుబాబులు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం షాపులు కంటే అధికంగా బెల్ట్ షాపుల్లోనే 20 రూపాయల అదనంగా వసూలు చేస్తున్నప్పటికీ, దాడులు నామమాత్రంగానే ఉన్నాయని మందుబాబులు ఆవేదన చెందుతున్నారు .ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులను అరికట్టి సరసమైన ధరలకు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ మందుబాబులు ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు..


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సంక్రాంతి శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరణ్మాయి (కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| వి.వెంకట్‌రెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 8019199991 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 |